# మనం





# నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం । 21 । మార్చి । 2026 పేజీలు: 7





## చిరందాసు ధనుంజయకు గోల్డెన్ మెమోంటో అందజేసిన ఉపముఖ్యమంత్రి

చౌటుప్పల్, మార్చి 20(మనం న్యూస్): ఆచార్య కొండా లక్ష్మణ్బాపూజీ జీవిత చరిత్ర డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించిన పద్మశాలి ముద్దుబిడ్డ చౌటుప్పల్ పట్టణానికి చెందిన చిరందాసు ధనుంజయను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గోల్డెన్ మెమోంటోతోపాటు ప్రశంసాపత్రం ఐదు లక్షల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ధనుంజయ శుక్రవారం మాట్లాడారు. ఫిలింఫేర్ అవార్డు ద్వితీయ సంవత్సరం గద్దర్ పేరు మీద ఇచ్చే ఈ అవార్డు మొట్టమొదటిసారిగా ఆచార్య కొండా లక్ష్మణ్బాపూజీ డాక్యుమెంటరీ చిత్రానికి లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్డీఏ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు పాల్గొన్నారు.



## ప్రత్యేక సమగ్ర సవరణ తప్పులు లేకుండా

# పూర్తి చేయాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నల్గొండ - మార్చ్ 20 ( మనం ప్రతి నిధి ): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలాంటి తప్పులు లేకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని తెలిపారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో ఏఈఆర్వోలు, తహసిల్దారులు, ఏ ఎల్ ఎం టి ల తో సమీక్ష నిర్వహించారు .

ఓటర్ల జాబితా ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని ,అన్ని వివరాలను క్రమ పద్ధతిలో డేటా ఎంట్రీ చేసి సమయానికి పబ్లిష్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఎన్యుమరేషన్ ప్లాన్లు రూపొందించి, చనిపోయినవారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు, షిఫ్టింగ్ ఓటర్ల పేర్లను తొలగించాల్సిందిగా సూచించారు. ఈ వివరాలను పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు.

అదనంగా, స్వచ్ఛమైన మరియు ఖచ్చితమైన ఎలక్ట్రోరల్ రోల్ (ఓటర్ల జాబితా) తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం కొత్త కార్యక్రమం కాదని, స్వాతంత్ర్యం తర్వాత ఇప్పటివరకు 8 సార్లు నిర్వహించబడిందని, ప్రస్తుతం తొమ్మిదో సారి జరుగుతోందని వివరించారు. గతంలో 2002లో ఈ ప్రక్రియ నిర్వహించబడిందని తెలిపారు.

సాధారణంగా ప్రతి సంవత్సరం ఓటర్ల జాబితాను సవరించి, నిర్ణీత తేదీ వరకు ఉన్న ఓటర్ల పేర్లతో కొత్త ఫోటోలతో కూడిన జాబితాను ప్రచురిస్తారని , అయితే సమగ్ర కార్యక్రమంలో 2002 ఓటర్ల జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. సర్ లో

ఓటరుగా నమోదు కావడానికి భారతీయ పౌరుడై ఉండాలని, 18 సంవత్సరాలు

- మిగతా 2లో

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ- మార్చి 20 (మనం న్యూస్ ): రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు₹ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గత 40 రోజుల పాటు ముస్లింలు కఠోర దీక్షలు, ప్రార్థనలు చేశారని పేర్కొన్నారు. క్రమశిక్షణ,దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ పర్వదినం అని తెలిపారు. ఈ సందర్భంగా అల్లా వారందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అల్లా ఆశీర్వాదంతో సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. ముస్లిం సోదరులంతా రంజాన్ పండుగను కుటుంబ సభ్యులందరితో కలిసి భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలిపారు. ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, వారి సంక్షేమం కోసం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.






ముస్లిం మైనార్టీ సోదరీ సోదరులకు

రంజాన్ శుభాకాంక్షలు

2



రాష్ట్ర ముస్లింలకు

రంజాన్ పండుగ శుభాకాంక్షలు

తెలంగాణ శాసన మండలి చైర్మన్

గుత్తా సుఖేందర్ రెడ్డి

2



# రాష్ట్ర ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

## తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ -- మార్చ్ 20 ( మనం న్యూస్ ): ముస్లిం సోదరీ- సోదరులకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో సంతోషంగా రంజాన్ వేడుక జరుపుకోవాలని ఆయన అన్నారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. గంగా జమునా తెహజీబ్కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఆయన తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ తప్పులు లేకుండా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

పూర్తై ఉండాలని, సంబంధిత నియోజకవర్గంలో నివాసి అయి ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకుగాను

బూత్ స్థాయి అధికారులకు (ఆఔట్ల) ప్రత్యేక శిక్షణలు నిర్వహించామని, కుటుంబాల వారీగా ఫోటో మ్యాపింగ్ చేసి ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు చేయాలని తెలిపారు.

మల్టీపుల్, డూప్లికేట్, చనిపోయిన మరియు షిఫ్టింగ్ ఓటర్ల పేర్లను తప్పనిసరిగా తొలగించాలని ఆదేశించారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటరుగా నమోదు అయితే వెంటనే వాటిని తొలగించుకోవాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రస్తుతం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 77 శాతం పూర్తైందని, మిగతా పనిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.





ఎవరైనా ఉద్యోగస్తులు ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు.

ఓటర్ జాబితాలో ఖచ్చితమైన మ్యాపింగ్ చేయాలని, బిఎల్ఓలు, సూపర్వైజర్లు జాగ్రత్తగా పని చేయాలని సూచించారు. ఎక్కడైనా బిఎల్ఓ పోస్టులు ఖాళీగా ఉంటే వెంటనే నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,ఎన్నికల డి టి విజయ్ ,ఎఈఆర్వోలు, తహసిల్దార్లు, ఏ ఎమ్ ఎల్ టి. హాజరయ్యారు .



# ముస్లిం మైనార్టీ సోదరీ సోదరులు రంజాన్ శుభాకాంక్షలు

సూర్యాపేట మార్చి 20 (మనం ప్రతినిధి) ముస్లిం సోదర, సోదరీమణులకు ( కుటుంబ సభ్యులు) రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు. భారీ నీటి పారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్దం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా సామరస్యంతో ఈ పండుగను జరుపుకోవాలని సూచించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని మంత్రి ఆకాంక్షించారు.

# బడ్జెట్‌లో కార్మిక వర్గానికి మొండిచేయి



సూర్యాపేట మార్చి 20 (మనం ప్రతినిధి) చిరు ఉద్యోగుల సమస్యలు విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం అతి తక్కువ వేతనం తో వెట్టి చాకిరీ చేస్తున్న కార్మికులకు వేతన పెంపు ఏదీ అని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్ అంగన్వాడీ, ఆశా, మున్సిపల్, వివో ఏ. ఆర్ పి. మిడ్డే మీల్స్ ఆటో కార్మిక వర్గానికి మొండి చేయి చూపారని. బి ఆర్ టి యు

సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు వెంపటి. గురూజీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బడ్జెట్లో నిధులు కేటాయింపు లేకుండా ఏ విధంగా నెరవేరుతాయి అని ప్రశ్నించారు. ఇప్పటికీ మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉద్యోగ కార్మిక వర్గానికి నిధుల కేటాయింపు జరగలేదని ఆశలకు అంగన్ వాడి లకు, ఫీల్ అసిస్టెంట్లకు 26వేల రూపాయల చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులకు వివోఏలకు, ఆర్పి లకు కనీసం 18000/-చొప్పున మున్సిపల్ కార్మికులకు ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు 26 వేల రూపాయలవేతనం, రెగ్యులర్ ఉద్యోగులు గా గుర్తించాలి అదేవిధంగా అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సంక్షేమ కొరకు ప్రత్యేక నిధిని ఆటో కార్మికులకు భృతి ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదని, ఆవేదన వ్యక్తం చేశారు.బడ్జెట్ కేటాయింపులు లేకుండా వేతనాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. ఆశా, అంగన్వాడీ, ఐకెపి. వివో ఏ. మెప్మా ఆర్ పి. లు మధ్యాహ్నం భోజన కార్మికులు తమ వేతనాల కోసం ఎదురు చూస్తున్నారని, ఆశా,అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారని అయిన ప్రభుత్వంకు చీమ కుట్టి నట్టు కూడ లేదని ధ్వజమెత్తారు.కార్మికుల సమస్యలు పట్టించుకోకుంటే దశలవారీగా ప్రభుత్వంపై కార్మికులతో కలిసి పోరాటం సిద్ధపడతామని ప్రకటనలో వెల్లడించారు.

# హిందూ సమ్మేళనం ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ



నలగొండ-- మార్చి 20( మనం న్యూస్ ): నేటి పరిస్థితుల్లో హిందూ సంఘటన ద్వారానే అన్ని సమస్యలకూ పరిష్కారం లభిస్తుందని ఆర్ఎస్ఎస్ నల్లగొండ విభాగ్ సహసంగ చాలక్ ఇటిక్యాల కృష్ణయ్య అన్నారు.నల్లగొండ పట్టణంలోని గాంధీ నగర్ బస్తీ లో హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను స్థానిక గాంధీనగర్ హనుమాన్ దేవాలయంలో కమిటీ సభ్యుల సమక్షంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తుందని అన్నారు.. హిందూ సమ్మేళనాల ద్వారా దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 10కోట్ల మందిని కలిపామని ఇలాంటి హిందూ సమ్మేళనాల ద్వారా మనమంతా ఒకే తల్లి పిల్లలం అనే భావన కలుగుతుందని అన్నారు.. ప్రస్తుత పరిస్థితుల్లో హిందువులు ఐక్యంగా ఉండవలసిన అవసరం ఉందనీ, గడపలోపలే కులం గడప దాటితే హిందువులం అనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలని అన్నారు. ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ అఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు భాగయ్య మరియు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శ్రీనివాసనంద స్వామి మహారాజ్ శ్రీ సిద్ధ ఆశ్రమం పీఠాధిపతి శ్రీశైలం పాల్గొంటున్నారు. గాంధీనగర్ హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షుడు బెల్లి నాగరాజు మాట్లాడుతూ... సమాజంలో హిందువులు, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి మనమంతా సంఘటితంగా ఉండాలని అన్నారు.. స్థానిక శివాజీ పార్క్ లో జరిగే ఈ హిందూ సమ్మేళనంలో గాంధీనగర్ బస్తి అనగా శివాజీ నగర్, శివరాం నగర్, గాంధీనగర్, సవర్కర్ నగర్, గణేష్ నగర్ లో ప్రతి ఇంటినుంచి కుటుంబంతో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.. కమిటీ ప్రధాన కార్యదర్శి వాలుగొండ శ్రవణ్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా హిందూ సమాజం చైతన్యవంతం అవుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ హిందూ సమ్మేళనం ఉపాధ్యక్షులు వారణాసి రజనీకాంత్ శర్మ, మందడి పుష్పలత, పెద్దిరెడ్డి మనోజ, జగిని శరత్ బాబు, బొడ్డు తిరుపతయ్య, మల్లెబోయిన సతీష్, సంకటివీరేష్, పిల్లి కృష్ణ, తేలు సైదులు, తోగోటి రమేష్, గుంటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల మతసామరస్యానికి ప్రతీక రంజాన్



సూర్యాపేట మార్చి 20 (మనం ప్రతినిధి) అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి అని పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు పలించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణాలో కుల మతాల ఐక్యతను పెంచిన ఘనత కెసిఆర్ దేనని బిఆర్ఎస్ సర్కార్ హయాంలో పండుగల ప్రాధాన్యత పెంచుకున్నామని ప్రతి పండుగను ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహించామని గుర్తు చేశారు. మహాత్మ గాంధీ లాంటి మహనీయుల కళలు సాకారం చేసిన నాయకుడు బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని.

కొనియాడారు.గత పన్నెండ్లుగా పండుగలన్నీ ప్రశాంతవతావరణంలో ఆనందంగా జరుపుకుంటున్నాంఇదే సంస్కృతిని ముందుతరాలకు అందేలా కొనసాగించుకుందామని పిలుపునిచ్చారు.ఈ ఏడాది కూడా రంజాన్ పండుగను ఐక్యతతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి ఆకాంక్షించారు.



# యదేచ్ఛగా గృహ సిలిండర్ హోటల్‌లో వడకం

తిరుమలగిరి మార్చి 20 (మనం న్యూస్) గృహ అవసరాలకు వాడుకోవలసిన గ్యాస్ సిలిండర్ రోడ్డుపైన హోటల్ లో వినియోగించడం తిరుమలగిరి మండల కేంద్రంలోని పూలే అంబేడ్కర్ చౌరస్తాలో సూర్యాపేట రోడ్డులో కనిపించింది. గృహ అవసరాల కోసం గ్యాస్ ను బుకింగ్ చేసుకోవాలంటే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో హోటల్ లో గృహాలకు వినియోగించే సిలిండర్ తో ఫాస్ట్ ఫుడ్ తయారు చేస్తున్నారు. బ్లాక్ మార్కెట్ ఉక్కుపాదం


ప్రస్తుత పరిస్థితుల్లో గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకుని, గృహ అవసరాలకు వాడితే గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు వాడటం చట్టరీత్యా నేరమని ఎస్పీ నరసింహ శుక్రవారం తిరుమలగిరి కి వచ్చిన సందర్భంగా హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో విక్రయించినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయినా హోటల్ యజమాని అవసరాలకు వినియోగించే సిలిండర్ తో ఫాస్ట్ ఫుడ్ ను తయారు చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే హోటల్, ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# బడ్జెట్‌లో కార్మిక వర్గానికి మొండి చేయి

**BRTU యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి**

చౌటుప్పల్, మార్చి 20(మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ లో కార్మిక వర్గానికి మొండి చేయి చూపిందని 'BRTU జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బడ్జెట్లో నిధులు కేటాయింపు లేకుండా ఏ విధంగా నెరవేరుతాయని ప్రశ్నించారు. ఇప్పటికీ మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉద్యోగ, కార్మిక వర్గానికి నిధుల కేటాయింపు చేయలేదన్నారు., ఆశాలు, అంగన్ వాడీలు, ఫీల్ అసిస్టెంట్లకు 18 వేల రూపాయల చొప్పున, మధ్యాహ్న భోజన కార్మికులకు, వివోఏలకు, ఆర్పిలకు 10,000 రూపాయల చొప్పున, మున్సిపల్ కార్మికులకు, గ్రామపంచాయతీ కార్మికులు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు 24 వేల రూపాయల చొప్పున, అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఆటో కార్మికులకు పదివేల రూపాయల భృతి ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచిందన్నారు.





## ముస్లిం మైనార్టీ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు కలెక్టర్

సూర్యాపేట మార్చి 20 (మనం ప్రతినిధి) జిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల (జకాత్) ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్ద్రం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా, మత సామరస్యంతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతం



సూర్యాపేట టౌన్, మార్చి 20, మనం న్యూస్: సూర్యాపేట జిల్లా మునగాల పి హెచ్ సి నందు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక-99 లో భాగంగా శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆ ప్రాంతంలోని ప్రజలు వైద్య శిబిరాన్ని అత్యధికంగా పాల్గొని విజయవంతం చేశారని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకట రమణ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వైద్య శిబిరంలో స్త్రీల సంబంధిత వ్యాధులు, కంటి, ఎముకలు, దంతాలు, చిన్నపిల్లలు, సాధారణ వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు సమగ్ర వైద్య సేవలను అందించారని పేర్కొన్నారు. ప్రజలకు ఆరోగ్య అవగాహనతో పాటు సమతుల్య ఆహారం, పరిశుభ్రత, వ్యాధుల నివారణ చర్యలు, టీకాల ప్రాముఖ్యత, కుటుంబ నియంత్రణ పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డా జి ప్రసిద్ధి, వైద్యులు పుష్పలత, రవీందర్, ఎంపిడిఓ శ్రీ రమేశ్, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు



సూర్యాపేట మార్చి 20 (మనం ప్రతినిధి) రంజాన్ పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ తరపున ముస్లిం సోదరులకు, శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం జిల్లా ప్రజలకు ఎస్పి నరసింహ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్సవాలను మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి మెలిసి జరుపుకోవాలని కోరారు.ఎల్లప్పుడు ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది స్నేహపూర్వకంగా సోదరభావంతో మెలిగి, అందరూ వారి వారి కుటుంబసభ్యులతో , సుఖ సంతోషములతో వర్ధిల్లి సమాజంలో శాంతి స్థాపనకు అందరు కృషి చేయాలని ఎస్పి తెలియజేశారు.

# విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



చౌటుప్పల్, మార్చి 20(మనం న్యూస్): విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని చిన్నకొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలని, ఎప్పటికప్పుడు తాజాగా ఉన్న కూరగాయలు మాత్రమే వంటకు ఉపయోగించాలన్నారు. పాఠశాల వంటగదిని పరిశీలించి, విద్యార్థులకు అందించే భోజనాన్ని చూశారు. మరుగుదొడ్లు, టాయ్లెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆర్వో ప్లాంటులో మంచినీటి సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ మీ జీవిత లక్ష్యం ఏమిటని విద్యార్థిని అడుగగా ఆ విద్యార్థి పోలీస్ అవుతానని సమాధానం తెలిపారు. పదో తరగతి పరీక్షలు ఎలా రాస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలన్నారు. వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదవాలని సూచించారు. పరీక్షలు రాసే సమయంలో భయాందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాదుల కాలువ భూసేకరణ పరిశీలించిన ఆర్.డి. ఓ.



తిరుమలగిరి, మార్చి 20: (మనం న్యూస్): దేవాదుల ప్రాజెక్టు కాలువల నిర్మాణంలో భాగంగా మైనర్ డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణ ప్రక్రియను రెవెన్యూ అధికారులు తిరుమలగిరి మండలంలో సూర్యాపేట ఆర్డీవో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ముఖ్యంగా 12 టిఈ పరిధిలోని 2ఆర్ కాలువ, 11ఆర్ పరిధిలోని 2ఆర్, 3ఆర్, 4ఆర్ మైనర్ డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సంబంధించి భూసేకరణ పనులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. కాలువల నిర్మాణం కోసం సేకరించాల్సిన భూమి, సర్వే నంబర్లు, సరిహద్దుల గురించి స్థానికంగా వివరాలు సేకరించారు.

భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, కాలువ పనులను వేగవంతం చేయాలని చర్చించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిప్రసాద్, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



చౌటుప్పల్, మార్చి 20(మనం న్యూస్): విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని చిన్నకొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలని, ఎప్పటికప్పుడు తాజాగా ఉన్న కూరగాయలు మాత్రమే వంటకు ఉపయోగించాలన్నారు. పాఠశాల వంటగదిని పరిశీలించి, విద్యార్థులకు అందించే భోజనాన్ని చూశారు. మరుగుదొడ్లు, టాయ్లెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆర్వో ప్లాంటులో మంచినీటి సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ మీ జీవిత లక్ష్యం ఏమిటని విద్యార్థిని అడుగగా ఆ విద్యార్థి పోలీస్ అవుతానని సమాధానం తెలిపారు. పదో తరగతి పరీక్షలు ఎలా రాస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలన్నారు. వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదవాలని సూచించారు. పరీక్షలు రాసే సమయంలో భయాందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిమ్ మైనార్టీ కుటుంబాలకు దుస్తుల పంపిణీ

చౌటుప్పల్, మార్చి 20(మనం న్యూస్): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రంజాన్ తోఫా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ మొగుదాల పావనిరమేశ్గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిమ్ మైనార్టీ కుటుంబాలకు దుస్తులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ ఎమ్డి.హన్నూబాయి, ఈద్గా అధ్యక్షులు ఎమ్డి.బాబాషరీఫ్, షాదీఖానా ఛైర్మన్ కరీమ్, చోటేబాయి, బాబ్జిని, రఫీ, ఎజాస్, షరీఫ్, అఫ్సర్, మసీదుల అధ్యక్షులు జమీర్, యూనుస్, అలీమ్, నయీమ్ బాషా పాల్గొన్నారు.



# ఇమామ్, మౌజన్‌లకు పారితోషికం పంపిణీ

నల్లగొండ, మార్చి 20 ( మనం న్యూస్ ): రంజాన్ పండుగ సందర్భంగా చర్లపల్లి జామే మస్జీద్ కు చెందిన ఇమామ్, మౌజన్ లకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందించిన పారితోషికాన్ని శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, మస్జీద్ కమిటీ సభ్యులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ముస్లిములకు ఎల్లవేళలా అండగా ఉంటుంది అన్నారు. చర్లపల్లి ఈద్ గా కమిటీ అధ్యక్షుడు గులాం అహ్మద్ మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ తోఫా, మౌజన్ , ఇమామ్ లకు పారితోషికం అందించిన ప్రభుత్వానికి, మంత్రి కోమటిరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామే మస్జీద్ కమిటీ అధ్యక్షులు ఎం ఏ అజీమ్, ఇతర కార్యవర్గం హమీద్, కరీమ్, ఆరిఫ్, సమీర్, చర్లపల్లి కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, పెరిక నాగరాజు, గంజి రమేష్, భరత్, శేఖర్, జలంధర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# తిరందాసు గోపి ఆశయాలను సాధిస్తాం

చౌటుప్పల్, మార్చి 20(మనం న్యూస్): సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తిరందాసు గోపి ఆశయాలను సాధిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో గోపి 9వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను పోరాడి సాధించిన కార్మిక నాయకుడు గోపి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు ఎమ్డి.పాషా, గంగదేవి సైదులు, బత్తుల దాసు, బండారు నర్సింహ, బత్తుల శ్రీశైలం, ఉష్కాగుల రమేశ్, బొడ్డు అంజిరెడ్డి, బత్తుల లక్ష్మయ్య, ఆకుల ధర్మయ్య, చీకూరి ఈదయ్య, సప్పిడి శ్రీనివాస్రెడ్డి, బత్తుల రమేశ్, కలకుంట్ల శివ, కందగట్ల ఆనంద్, కొంగరి కనకయ్య, మొగుదాల రాములు, బోయ యాదయ్య పాల్గొన్నారు.

# పశువులకు అందించే టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



ఆత్మకూర్ ఎస్ మార్చి 20 (మనం న్యూస్): పశువులకు ప్రభుత్వం అందించే జాతీయ గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలను పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ పశువైద్యాధికారి వెంకన్న కోరారు శుక్రవారం మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో సర్పంచ్ బయ్య లింగయ్య తో కలిసి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రారంభించి మాట్లాడారు పశువులకు సీజనల్ వైరస్ గా వచ్చే వ్యాధులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు గ్రామంలో 153 పశువులకు టీకాలు అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో మండల పశు వైద్యాధికారి వేణుగోపాల్ రావు గ్రామ రైతులు, పశు వైద్యా సిబ్బంది, యం హరీష్ దుర్గ భవాని రమణ. కృష్ణ గోపాల మిత్రలు లక్ష్మయ్య. విజిత తదితరులు పాల్గొన్నారు..



# రంజాన్ ప్రార్థనలకు అన్ని ఏర్పాట్లు చేస్తాం

**:సిబ్బంది ఈద్గా వద్ద టెంట్లు,మంచి నీరు, వసతులు, పరిసరాల శుభ్రత చూడాలి.......**

**:ముస్లిం సోదరులు రంజాన్ పండుగ ఘనంగా జరుపుకోవాలి....**

**:ముస్లిం సోదరులకు ముందస్తు గా ఈద్ ముబారక్...**

**:మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు....**

కోదాడ, మార్చి 20(మనం న్యూస్): పట్టణ పరిధిలోని సాలర్జంగ్ పేట లోని ఈద్గా వద్ద రంజాన్ ప్రార్థనలకు కోదాడ మున్సిపల్ పాలక వర్గం అన్ని ఏర్పాట్లు చేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శుక్రవారం ఈద్గా వద్ద ముస్లిం ల ప్రార్థన లకు మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యం లో జరుగుతున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. వేసవి తీవ్రత కు టెంట్లు, మంచి నీరు, కూర్చునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పరిసరాలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్ల లన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ముసిం లు రంజన్ పండుగ ఘనంగా జరుపుకోవాలన్నారు. ముందస్తుగా ఈద్ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, కమీషనర్ రమాదేవి, కౌన్సిలర్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు, స్థానిక నాయకులు ఉన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును అందించిన నాయకులు**

పెన్ పహాడ్ మార్చి 20 (మనం న్యూస్): మత సామర్థ్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని సర్పంచ్ నాతాల వెంకటరామ్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలోని మజీద్ వద్ద గురువారం రాత్రి రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు నాయకులతో కలిసి ఇఫ్తార్ విందు అందించి మాట్లాడారు మానవత్వానికి మతం లేదని,ఐకమత్యమే గ్రామ సౌభాగ్యానికి నిలయమని ఈ పవిత్ర రంజాన్ మాసంలో సోదరభావాన్ని చాటుతూ గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తమ ఉదారతతో ఈ విందుకు భారీ ఆర్థిక సహకారాన్ని అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారని తనతోపాటు మాజీ సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డి,ఉప్పుల రామ్ రెడ్డి తమ వంతు బాధ్యతగా ఒక్కొక్కరు రూ.10వేల చొప్పున విరాళం అందజేసి విందు నిర్వహణలో కీలక పాత్ర పోషించారని వారితో పాటు ఉప సర్పంచ్ సొంటి ఆంజనేయులు రూ.5వేలు, వార్డు సభ్యులు దేవి రెడ్డి సునంద రాంరెడ్డి, బండి వినీత చిన్న కృష్ణారెడ్డి కలిసి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించి ఈ విందు విజయవంతం కావడానికి పూర్తి సహకారాన్ని అందించారని తెలిపారు

గ్రామ పెద్దలు చూపిన ఈ చొరవను ముస్లింలు కొనియాడారు కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జరుపుకున్న ఈ ఇఫ్తార్ విందు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపింది విందులో ప్రతి దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటివీ గ్రామాభివృద్ధికి, ఐక్యతకు దోహదపడతాయని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు...





# ఇక్కత్ చేనేత చీరలు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తులు మార్కెట్లో ప్రత్యేకమైన బ్రాండ్గా ఉండాలి

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



చౌటుప్పల్, మార్చి 20(మనం న్యూస్): ఇక్కత్ చేనేత చీరలు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తుల ప్రఖ్యాతిని మార్కెట్లో ప్రత్యేకమైన బ్రాండ్గా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మండలపరిధిలోని ఎల్లంబావి గ్రామంలో రూర్బన్ ప్రాజెక్టు కింద నెలకొల్పిన మహిళా ఇక్కత్ హస్తకళ పరస్పర సహకార సంఘం సొసైటీని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభ్యులతో మాట్లాడుతూ వారి సమస్యలు, ఉత్పత్తి విధానం, మార్కెటింగ్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న షెడ్ సరిపోవడం లేదని, మరొక షెడ్ను ఏర్పాటుచేయాలని, బోరు మోటార్ సౌకర్యం కల్పించాలని, ఉత్పత్తులు అమ్ముకోవడానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులకు నాణ్యతను పెంచుతూ ఆధునిక డిజైన్లు, మార్కెటింగ్ పద్ధతులను అవలంభించడం ద్వారా మన జిల్లాలో ఉత్పత్తి అవుతున్న ఇక్కత్ చీరలకు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తులకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకురావచ్చని సూచించారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉత్పత్తులను ఆన్లైన్ మార్కెట్లలో కూడా విక్రయించే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ఇక్కత్ చీరల ప్రత్యేకతను కాపాడుతూ ఒక బ్రాండ్గా నిలిపేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. పోచంపల్లి, కొయ్యలగూడెం ఇక్కత్ చీరలు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తులకు సాంప్రదాయ నైపుణ్యం ప్రత్యేక డిజైన్లు నాణ్యతతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయన్నారు. ఈ ప్రత్యేకతను మరింత బలోపేతం చేసి ఒక స్థిరమైన బ్రాండ్ ఇమేజ్ను సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రింటింగ్ చీరలు, చేనేత చీరలకు తేడాలను చాటిచెప్పాలన్నారు. డిజిటల్ మార్కెటింగ్ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి నాగిరెడ్డి, కొయ్యలగూడెం, ఎల్లంబావి సర్పంచ్లు కైరంకొండ స్వప్న, గంజి వనజ, మహిళా ఇక్కత్ సహకారసంఘం అధ్యక్షురాలు లత, కార్యవర్గ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రైతులకు వ్యవసాయ పనిముట్ల అందజేత

తిరుమలగిరి మార్చి 20 (మనం న్యూస్) తిరుమలగిరి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మూడు రోటవేటర్లు, రెండు ఎం బి ప్లవ్ లు, ఐదు కల్టివేటర్లు రైతులకు సబ్సిడీపై శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ దేవాలయ ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

జాజిరెడ్డిగూడెం, మార్చి 20(మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో ఏర్పాటు చేసిన రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రహరీ నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి తన సొంత ఖర్చులతో రూ.2 లక్షలతో నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు దాతను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, ఏఎంసీ డైరెక్టర్ తాటిపాముల జలంధర్, వార్డు సభ్యులు కోటమర్తి సుజాత వీరయ్య, చింతల దీపిక సురేష్, నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్, సత్యం పాపయ్య, గురువయ్య, చిన్నన్న రాములు, మల్లయ్య, విక్రమ్, నిరంజన్, కిరణ్, సమ్మయ్య, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విరాళాలు అందించడం హర్షణీయం

పెన్ పహాడ్ మార్చి 20 (మనం న్యూస్)₹: మండల పరిధిలోని దోసపహాడ్ ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులు విరాళాలను అందించడం అందించడం హర్షనీయమని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మామిడి వెంకన్న అన్నారు శుక్రవారం పాఠశాల యందు ప్రహరీ గోడలపై తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటాన్ని వేయించుటకు మూడు వేల రూపాయలను గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి మల్లెపల్లి వెంకటేశ్వర్లు మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆర్టిస్టు పెద్దపంగ కరుణానిధికి అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన ఊరు మన బడి పాఠశాల అభివృద్ధికి దాతలు భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి జానీ వర్మ, ఉపాధ్యాయులు కళ్యాణి విజయ కుమారి వై వెంకన్న విప్లవ కుమారు తదితరులు పాల్గొన్నారు...

# పాత టైర్లు, బ్యాటరీలు, ఇనుప విడి భాగాల వేలం నిర్వహణ

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

నల్లగొండ --మార్చి 20 (మనం న్యూస్): జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన, ఉపయోగించకుండా కాలం చెల్లిన పోలీస్ వాహనాల పాత టైర్లు, బ్యాటరీలు, ఆయిల్ డ్రమ్స్ మరియు ఇతర ఇనుప విడి భాగాలపై వేలం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వేలం కార్యక్రమం 25-03-2026 బుధవారం ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించబడుతుంది. వేలంలో పోలీస్ వాహనాలకు సంబంధించిన వివిధ రకాల పాత టైర్లు, ఆయిల్, పాత బ్యాటరీలు,స్పేర్ పారట్స్ తదితర వస్తువులు అందుబాటులో ఉంటాయి.వేలంలో పాల్గొనదలచిన వారు పేర్కొన్న తేదీన ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయానికి హాజరై వేలంలో పాల్గొనగలరుపూర్తి వివరాల కోసం: మోటర్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ సూరపు నాయుడు ని సంప్రదించవచ్చు.

ఫోన్ నంబర్: 8712670170.





# ఘనంగా ప్రారంభమైన కంఠమహేశ్వర వార్షికోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న భక్తులు

పెన్ పహాడ్ మార్చి 20 (మనం న్యూస్): మండలంలోని పొట్లపహాడ్ గ్రామ శివారులో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కంఠమహేశ్వర సురాంబా దేవతల వార్షికోత్సవం శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ మేకపోతుల జానయ్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా పూరోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ చేతుల మీదుగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు మొదటగా దేవతమూర్తులకు పట్టు వస్త్రాలను అలంకరింపజేసి ఉదయం 8 గంటలకు గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభం కాగా పుణ్యాహవాచనం, గోపూజ మాతృకాపూజలు, సర్వతోభద్ర మండప ఆరాధనలు, మూల మంత్ర హోమములు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు నేడు విఘ్నేశ్వర పూజ, కర్ణ పుణ్యాహవాచనం, గోపూజ, రుద్రహవనం, మహా పుణ్యాహుతితోపాటు కంఠమహేశ్వర సురాంబా దేవతల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నారు వార్షికోత్సవాలకు హాజరైన భక్తులకు మహా అన్న ప్రసాద వితరణను ఏర్పాటు చేసున్నట్లు ఆలయ చైర్మన్ జానయ్య తెలిపారు ఆదివారంతో ఈ వార్షికోత్సవ ఉత్సవాలు ముగియనున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు...

# పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి



సంస్థాన్ నారాయణపురం, మార్చ్ 20, మనం న్యూస్: వేసవి కాలం ఆరంభంలోనే ఎండల తీవ్రత ఎక్కువై భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులు పండించిన వరి పంట ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని సిపిఐ పార్టీ నాయకులు శుక్రవారం ఆరోపించారు. మండలంలోని లచ్చమ్మ గూడెం, చిల్లాపురం గ్రామాలలో సిపిఐ పార్టీ నాయకులు ఎండిపోయిన వరి చేనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎండిన వరి చేనులకు ప్రభుత్వమే నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు బచనగోని గాలయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కురుమిద్దె శ్రీనివాసులు, పల్లె మల్లారెడ్డి, చిలువేరు అంజయ్య, సిపిఐ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## దొండపాడు వాగు పరిశీలించిన ఎంపీడీవో

చింతలపాలెం మార్చ్ 20 (మనం న్యూస్) మండల పరిధిలోని దొండపాడు గ్రామం లో ఎన్నో సంవత్సరాలుగా ప్రవహిస్తున్న వాగు పరిసరాలను శుక్రవారం సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య, వైస్ సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి వాగు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వాగులోపేరుకుపోయిన.చెత్తాచెదారం,గుర్రపు డెక్క, అలాగే వాగును కొంతమంది తమ అవసరాల కోసం ఆక్రమించుకున్నారు. దీనివలన వర్షాలు ఎక్కువగా పడ్డ సమయంలో వాగు పొంగి పోర్లడంతో నీళ్లు ఇండ్లలోకి వెళ్లి ఆస్తి నష్టం సంభవిస్తుంది దీనిని దృష్టిలో ఉంచుకుని పరిసరాలను శుభ్రం చేయవలసిందిగా స్థానికులు సర్పంచ్కి ఎంపీడీవోకు విన్నవించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సెక్రటరీ సైదులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## పులిచింతల ప్రాజెక్టు కాలనీ సిసి రోడ్ల శంకుస్థాపన

చింతలపాలెం మార్చ్ 20 (మనం న్యూస్) మండల పరిధిలోని పులిచింతల ప్రాజెక్టు కాలనీలో (నెమలిపురి) గౌరవ మంత్రివర్యులు శ్రీ నలమాద ఉత్తమకుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన నిధులతో సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లా భూలక్ష్మి తాతిరెడ్డి, ఉపసర్పంచ్ కొమ్ము గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాసరెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కొమ్ము గురవయ్య, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, మరియు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంతోష్ ఫైర్ వర్క్స్ దీపావళి మందుల షాపును ప్రారంభించిన చైర్‌పర్సన్




కోదాడ, మార్చి 20(మనం న్యూస్): కోదాడలోని హుజూర్ నగర్ రోడ్డులో సంతోష్ ఫైర్ వర్క్స్ దీపావళి మందుల షాపును ప్రారంభోత్సవం చేస్తున్న కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు. అనంతరం వారు మాట్లాడుతూ కోదాడ దిన దినం అభివృద్ధి చెందుతుంది అనటానికి కొత్త కొత్త షాపులు ఏర్పాటు చేయడమే నిదర్శనమని అన్నారు. కోదాడ పరిశుద్ధ ప్రాంత ప్రజలకు నాణ్యమైన దీపావళి మందులు అందించాలని అన్నారు. అంత పెద్ద షాప్ ఏర్పాటు చేసిన షాపు యజమాని సంతోష్ ను అభినందించారు. అనంతరం షాప్ యజమాని సంతోష్ ముఖ్య అతిథులను శాలువా బొకే తో ఘనంగా సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో 21వ కౌన్సిలర్ కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కాజా మోహినిద్దీన్, పాశం శ్రీనివాస్, కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక రంజాన్ పండుగ

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సయ్యద్ జాఫర్**



నల్లగొండ- మార్చి 20 (మనం ప్రతినిధి ): ప్రేమానురాగాలకు ప్రతిగా రంజాన్ పండుగ అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సయ్యద్ జాఫర్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ఉన్న పండుగలలో పెద్ద పండుగ రంజాన్ పండుగ అని అన్నారు. ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. 30 రోజులు కఠినమైన ఉపవాస దీక్షలు చేసిన అనంతరం ఈ పండుగను నిర్వహిస్తారని అన్నారు.ప్రత్యేకమైన ప్రార్థనలు చేస్తారని అన్నారు.అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారని అన్నారు.

## కిట్స్ సివిల్ విద్యార్థినికి గేట్ జాతీయ స్థాయి పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్



కోదాడ, మార్చి 20(మనం న్యూస్): స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న అప్పన్న ఉషారాణి విద్యార్థినికి 2026వ సంవత్సరం ప్రకటించిన ఫలితాలలో ఆలిండియా గేట్ ( జాతీయ స్థాయి పరీక్ష) లో 7106 ర్యాంక్ సాధించడం జరిగింది. ఈ ర్యాంక్ ద్వారా జాతీయ స్థాయి లో ప్రతిష్ఠాత్మకమైన విద్యా సంస్థలు అయినటువంటి ఐఐటీ, ఎన్ఐటి వంటి విద్యాసంస్థల్లో ఎంటెక్ (పోస్ట్ గ్రాడ్యుయేట్ ) విద్య పూర్తి చేయుటకు అర్హత సాధించినట్లుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ తెలిపారు. ఈ జాతీయ స్థాయి పరీక్ష అయిన గేట్ లో ర్యాంక్ సాధించిన విద్యార్థిని ని కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ, కళాశాల డైరెక్టర్ నాగార్జునరావు, విభాగాధిపతి లక్ష్మణ్, సివిల్ అధ్యాపక సిబ్బంది, అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



కోదాడ, మార్చి 20(మనం న్యూస్): మున్సిపల్ పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామానికి చెందిన యువకుడు షేక్ రహీం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రంజాన్ పండుగ సందర్భంగా తన గాజుల వ్యాపారం నిమిత్తం ఖరీదుకై బుధవారం అందాజు మధ్యాహ్నం సమయంలో ఖమ్మం వెళుతుండగా ముదిగొండ సమీపంలో బైక్ ఢీకొట్టగా తీవ్ర గాయాలు అయ్యి స్పృహ కోల్పోయినాడు. ఘటనా స్థలంలో ఉన్న వ్యక్తులు అంబులెన్స్ కి ఫోన్ చేయగా ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్ కు తరలించారు. అక్కడ డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ తీసుకువెళ్లాలని తెలుపగా హైదరాబాదులో వైద్యం తీసుకుంటూ శుక్రవారం మృతి చెందారు. ఈ సందర్భంగా తన సొంత గ్రామములో విషాదఛాయలు అలుముకున్నాయి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా దుఃఖసాగరములు ఉన్నారు. మృతునికి కూతురు, కుమారుడు భార్య ఉన్నారు.